TGTEL/25/A0977

# తొవ్వ

స్వాగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 77 | గురువారం 13-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

### లెంపలు వేసుకున్న కొండా సురేఖ

**హైదరాబాద్,నవంబర్12:** ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

## ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు..

### బీహార్‌లో మాకే అధికారం ఖాయం

### మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్

**పాట్నా,నవంబర్12:** బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఎ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడిం చాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తేజస్వి యాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6-7 అయి నా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబ డ్డారు. ఓటింగ్ ఇంకా జరుగు తుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేము తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు అని అన్నారు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల పక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి.

# మేడారం జాతర పనులు వేగవంతం

- గిరిజనుల ఆరాధన కేంద్రం అభివృద్ధి పర్యవేక్షణ
- జాతర ప్రారంభానికి 15 రోజులు ముందే అన్ని పనులు పూర్తి - మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయనున్న మంత్రి పొంగులేటి

వరంగల్, నవంబర్ 12

మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభమయ్యేనాటికి అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో పర్యటించి, సమ్మక్క%-%సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం జాతర ప్రాంగణంలో జరుగుతున్న శాశ్వత అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.



**పనుల పురోగతిపై సమీక్ష**

మేడారం జాతర ప్రాంగణంలో సౌకర్యాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. "భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నాం. జాతర ప్రారంభం నాటికి 15 రోజుల ముందుగానే పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించాం" అని ఆయన తెలిపారు. సమ్మక్క%-%సారలమ్మ జాతర గిరిజనుల సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా, కోట్లాది భక్తుల విశ్వాసానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తోందని అన్నారు.



**మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు సన్నాహాలు**

రాబోయే పది రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు తీసుకొని మేడారం అభివృద్ధి కోసం సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామని మంత్రి తెలిపారు. "సాంప్రదాయాన్ని గౌరవిస్తూ, జాతర ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూరుస్తుంది" అని తెలిపారు.

**ప్రభుత్వం కట్టుబాటు - ప్రజల భాగస్వామ్యం**

మేడారం ప్రాంగణం వచ్చే 200 సంవత్సరాల పాటు ఆధునాతన సౌకర్యాలతో నిలిచేలా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ బలరాం నాయక్, ఎండోమెంట్స్ సెక్రటరీ శ్రీనివాస రాజు, జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు సమ్మక్క-సారలమ్మ పూజారులు పాల్గొన్నారు.

# మళ్లీ వాయిదా..

### తెలంగాణ కేబినెట్ సమావేశం 15వ తేదీకి తరలింపు

- స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కీలక నిర్ణయాలు వచ్చే అవకాశాలు
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సమావేశం
- వరుసగా రెండోసారి వాయిదా పడ్డ కేబినెట్

**హైదరాబాద్, నవంబర్ 12**

ఇవాళ జరగాల్సిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీ (శనివారం)కి సమావేశం జరగనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. సీఎం ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగబోయే ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల తుది రూపురేఖలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్‌పై కూడా చర్చించనున్నట్లు వర్గాలు చెబుతున్నాయి. మొదట ఈ నెల 7న కేబినెట్ సమావేశం జరగాల్సి ఉండగా, కొన్ని కారణాల వలన 12వ తేదీకి వాయిదా వేశారు. అయితే ఇప్పుడు మళ్లీ సమావేశం 15వ తేదీకి మార్చడం జరిగింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాలు వెలువడిన తర్వాత కేబినెట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సమాచారం. రాబోయే సమావేశంలో బీసీ వర్గాల సంక్షేమ పథకాల బలోపేతం, ఆర్థిక ప్రగతి, రాబోయే బడ్జెట్



రూపకల్పన వంటి అంశాలపై కూడా చర్చించనున్నారు. మంత్రులతో పాటు ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరవుతారు. రాజకీయ వర్గాల దృష్టి మొత్తం ఇప్పుడు ఈ కేబినెట్ మీటింగ్‌పైనే కేంద్రీకృతమై ఉంది.

# దేశ భద్రతపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి

- ఇంటెలిజెన్స్, భద్రతా బలగాలకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు
- విజ్ఞానగరం ఉగ్ర కుట్రను అడ్డుకున్న ఎన్ఐఏ కృషిని ప్రశంస
- దేశ భద్రత ప్రభుత్వ బాధ్యత కాదు.. ప్రతి పౌరుడి ధర్మం
- ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి, నవంబర్ 12**

జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దేశ భద్రతా బలగాలకు గాఢమైన కృతజ్ఞతలు తెలిపారు. దేశాన్ని నిశ్శబ్దంగా కాపాడుతున్న ఇంటెలిజెన్స్ మరియు సెక్యూరిటీ ఫోర్సులే నిజమైన వీరులు అని పేర్కొన్నారు. ఇటీవల 2,900 కిలోల పేలుడు పదార్థాలు, రైఫిల్ గిడ్డంగులు, రిసిన్ టాక్సిన్ వంటి ప్రమాదకర పథకాలను అడ్డుకోవడంలో భద్రతా సంస్థలు చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. "ఉగ్రవాద మూలాలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఇవి దూర ప్రాంతాల సమస్యలు కావుబీ మన ఊర్లు, మన పట్టణాల వరకూ చేరుతున్నాయి" అన్నారు. ఇటీవల విజ్ఞానగరం జిల్లా నుండి ఉద్భవించిన ఐసిస్ సిద్ధాంతానికి అనుసంధానమైన ఉగ్ర పథకాన్ని ఎన్ఐఏ, ఇతర భద్రతా సంస్థలు అడ్డుకున్నాయని తెలిపారు. ఆ కుట్ర ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుందని, సమయానికి చర్యలు తీసుకోవడంతో పెద్ద ముప్పు తప్పిందని అన్నారు. దేశ భద్రత కేవలం కేంద్ర ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి రాష్ట్ర ప్రభుత్వం, ప్రతి శాఖ, ప్రతి గ్రామ పంచాయతీ నుంచి జాతీయ రాజధాని వరకు అందరికీ ఇది పంచుకున్న బాధ్యత" అని



పవన్ స్పష్టం చేశారు. "ప్రాంతీయ పార్టీలు జాతీయ భద్రతను పక్కన పెట్టకూడదు. రాజకీయాల కంటే దేశ రక్షణే ప్రథమం కావాలి" అని అన్నారు. రాడికలైజేషన్ మన వీధుల్లో, మన కాలనీల్లో జరుగుతోంది. అందుకే ప్రతి విద్యాసంస్థ, ప్రతి కార్యాలయం, ప్రతి మత సంస్థ ఒక రక్షణ కోటలా మారాలి" అని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. "దేశాన్ని విభజించే రాజకీయ మాయాజాలాలకు లోనవ్వకండి. మతం, భాష, ప్రాంతం అనే పేరుతో మన మధ్య చీలికలు సృష్టించే వారిని జాగ్రత్తగా గమనించండి. మనమందరం ముందు భారతీయులం దేశ రక్షణే మన ధర్మం" అని ఆయన స్పష్టం చేశారు.

# సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన తెలంగాణ యువతకు అభినందనలు

### 43 మంది అభ్యర్థులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభాకాంక్షలు

### రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా భారీ సహాయం

### ఇంటర్వ్యూ సన్నాహకానికి ఒక్కొక్కరికి 1 లక్ష ఆర్థిక సాయం

హైదరాబాద్, నవంబర్ 12

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఇంటర్వ్యూకు తెలంగాణ నుంచి ఎంపికైన 43 మంది అభ్యర్థులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన "యువత కలలను సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం" అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఇప్పటి వరకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా తెలంగాణ యువతకు మొత్తం ?3.62 కోట్లు ఆర్థిక సాయం అందించామని. ఇప్పటివరకు ఈ పథకం లబ్ధిదారుల్లో 342 మంది సివిల్స్ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ ఏడాది మెయిన్స్‌కు ఎంపికైన 202 మందిలో 43 మంది ఇంటర్వ్యూకు అర్హత సాధించడం పథకం ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన అన్నారు. "సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన ప్రతి అభ్యర్థికి ప్రభుత్వం ?1 లక్ష ఆర్థిక సాయం అందిస్తుంది. ఢిల్లీలో వసతి సౌకర్యం కూడా కల్పిస్తాం" అని భట్టి విక్రమార్క ప్రకటించారు. సివిల్ సర్వీసెస్‌లో తెలంగాణ యువత సంఖ్య రోజురోజుకూ పెరగడం గర్వకారణమని తెలిపారు. "ప్రతి తెలంగాణ యువకుడి విజయ గాథలో భాగస్వామ్యం కావడం మా గౌరవం" అని భట్టి విక్రమార్క అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో ఈ పథకాన్ని మరింత విస్తరించి, ప్రతి ప్రతిభావంతుడికి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. "తెలంగాణలో ప్రతిభకు అడ్డుకట్ట ఉండదు. దానిని గుర్తించి, అభివృద్ధి పథంలో నడిపించడమే మా బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు.



# హైదరాబాద్‌లో హై అలర్ట్

- రాష్ట్ర రాజధానిపై ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ప్రభావం - బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మాల్స్‌లో విస్తృత తనిఖీలు
- ప్రజలకు అప్రమత్తత సూచనలతో పోలీసుల హెచ్చరిక

**హైదరాబాద్, నవంబర్ 12**

దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న బాంబు పేలుళ్ల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడంతో భద్రతా వాతావరణం మరింత కట్టుదిట్టమైంది. పోలీసులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్ వంటి రద్దీ ప్రాంతాల్లో బాంబ్ డిటెక్షన్ అండ్ డాగ్ స్క్వాడ్‌ల సాయంతో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించే వాహనాలు, లగేజీలను సోదా చేస్తున్నారు. నగరంలోని ఎయిర్‌పోర్ట్, ఐటీ కారిడార్, చార్మినార్ పరిసరాల్లో కూడా అదనపు బలగాలు మోహరించాయి. "ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని నగర పోలీసు కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సోషల్ మీడియా ద్వారా భయపెట్టే పుకార్లు వ్యాప్తి చేయకుండా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. తాజాగా గుజరాత్ ఏటీఎస్ ఉగ్రవాద అనుమానితులను అరెస్టు చేయగా, వారిలో ఒకరు హైదరాబాద్ రాజేంద్రనగర్‌కు చెందిన డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌గా గుర్తించిన విషయం



వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా హైదరాబాద్ నగరం ఉగ్రవాద దర్యాప్తులలో తరచుగా ప్రస్తావనకు రావడం ఆందోళన కలిగిస్తోంది. భద్రతా విభాగాలు అన్ని ఏజెన్సీలతో కలిసి దర్యాప్తును ముమ్మరం చేశాయి.


# ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన- చెనాబ్ బ్రిడ్జ్

### డాక్టర్ మన్మోహన్ సింగ్ పాలనలో ప్రారంభమైన మహత్తర ప్రాజెక్ట్

### భారత ఇంజినీరింగ్ ప్రతిభకు గ్లోబల్ గుర్తింపు

### కాశ్మీర్ లోయను దేశ ప్రధాన రైల్వే నెట్‌వర్క్‌తో కలిపిన అద్భుత నిర్మాణం

**జమ్మూ,కాశ్మీర్, నవంబర్ 12**



భారతదేశం తన ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన చెనాబ్ బ్రిడ్జ్ ఇప్పుడు ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా నిలిచింది. జమ్మూ-కాశ్మీర్‌లోని రియాసి జిల్లాలో చెనాబ్ నది పై నిర్మించిన ఈ వంతెన, భారత రైల్వే చరిత్రలో ఒక అద్భుతమైన మైలురాయిగా నిలిచింది. ఈ ప్రాజెక్ట్ ప్రణాళిక డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి కాలంలో రూపుదిద్దుకుంది. 2004లో యుపిఎ ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ప్రణాళికలో ఇంజినీరింగ్ సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ అనుకూలత వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కాశ్మీర్ ప్రాంతాన్ని జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో కలపాలన్న దీర్ఘకాల దృష్టితో ప్రణాళిక రూపొందించారు. 359 మీటర్ల ఎత్తులో నిర్మించబడిన చెనాబ్ బ్రిడ్జ్ ప్రపంచంలోని అత్యంత ఎత్తైన రైల్వే వంతెనగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఇది ప్యారిస్‌లోని ఐఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తుగా ఉంది. 1.3 కిలోమీటర్ల పొడవు గల ఈ వంతెనను 28,000 టన్నుల స్టీల్‌తో నిర్మించారు. పర్వత ప్రాంతాల క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ ఈ నిర్మాణం సాధ్యమవడం భారత ఇంజినీర్ల ప్రతిభకు నిదర్శనం. చెనాబ్ బ్రిడ్జ్ కేవలం ఒక రైల్వే వంతెన మాత్రమే కాదు, కాశ్మీర్ ప్రజల ఆర్థిక-సామాజిక అభివృద్ధికి, దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ వంతెనతో కాశ్మీర్ లోయలో వాణిజ్య, పర్యాటక రంగాలకు కొత్త ఊపు రానుందని అధికారులు పేర్కొన్నారు. దేశ నిర్మాణ చరిత్రలో ఇది డాక్టర్ మన్మోహన్ సింగ్ దూరదృష్టికి ప్రతీకగా నిలిచే ప్రాజెక్ట్‌గా అభివర్ణించబడుతోంది.

# క్షతగాత్రులకు ప్రధాని మోడీ పరామర్శ



**న్యూఢిల్లీ,నవంబర్12:** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# పుత్తూరులో భారీ ర్యాలీ

- ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వివాదం
- ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 175 నియోజకవర్గాల్లో పెద్ద ర్యాలీలు
- పేద విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పోషిస్తున్నదని ఆర్కే రోజా హెచ్చరించారు
- వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం.. వన్ క్రోర్ సంతకాల ప్రయాణం





**పుత్తూరు, నవంబర్ 12**
మాజీ మంత్రి ఆర్కే రోజా ఆధ్వర్యంలో ఉదయం పుత్తూరు విష్ణుమహల్ థియేటర్ వద్దుగా దేశవ్యాప్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు గురి చేయడాన్ని నిరసిస్తూ భారీ ర్యాలీ జరిగింది. నగరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి పాదయాత్రలో పాల్గొన్నారు. ర్యాలీకు సంఘటనలో ప్రజాసంగ్రామంగా స్థానిక పార్టీ శ్రేణుల పాటు విస్తృత సహకారం జరిగింది. ఆర్కే రోజా చేసిన ప్రకటనల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసిన జీ ఓ 590 రద్దు చేయకపోతే పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆయన పేర్కొనగా, మెడికల్ సీట్లు ప్రైవేట్ రంగానికి ఇచ్చితే పేద విద్యార్థులు భవిష్యత్తులో కోట్లాది రూపాయలతో సీట్లు కొనాల్సిన పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందిబీ పేద ప్రజలు నాణ్యమైన వైద్యం అందుకోలేరనే ఆందోళన ఇప్పుడు విద్యార్థుల పరిపాలనలో ఉంది. ఈ విషయాన్ని ముఖ్యంగా ప్రతిపక్షం ఆరోపిస్తున్న దిశగా రోజా విజృంభించారు. రాజకీయ తప్పులపై కూడా ఆయన తీవ్రంగా విమర్శలు చేసారు. గత కోమల ప్రభుత్వాల ప్పుడు మెడికల్ కాలేజీల ఏర్పాట్లపై అస్పష్టత ఉందని, ఈఖాళీని నింపేందుకు ఇప్పటి ప్రభుత్వం వచ్చినప్పటికీ కొన్ని కాలేజీలు పూర్తిగా ప్రారంభంకాని పరిస్థితి ఉన్నట్లు ఆరోపించారు. చెలామణి రాజకీయ నేతలపై ఋణపూరిత నిర్ణయాల వల్ల ప్రజల వనరులు కొల్లగొడుతున్నట్టు, ఆయా వర్గాల బినామీలకు లబ్ధి చేరుతున్నట్టు తీవ్రమైన ఊహాగానాలు చెప్పారు. పార్టీ వర్గాలు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో కూడా ఈ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయన జోహార్లు తెలిపారు. కలుపుగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని, వన్ క్రోర్ సంతకాల కంపెయిన్ ద్వారా ప్రభుత్వం నిర్ణయాన్ని తిరస్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రోజా తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యకపోతే, మరిన్ని శక్తివంతమైన ఉద్యమాల దిశగా కుట్రలతో ఎదురు చూస్తామని కూడా ఆయన హెచ్చరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటినుంచి నిరసన కార్యక్రమాలను వేగంగా సాగించాలని కలుపుగలుదురు.

# గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి చేర్చడమే ప్రధాన లక్ష్యం

**ప్రపంచంలోనే ఎత్తైన గాంధీజీ విగ్రహ నిర్మాణానికి సంఘీభావంగా లక్ష విగ్రహాల సేకరణ**

**గాంధీజీ విగ్రహాల సేకరణ ప్రచార రథానికి జెండా ఊపి ప్రారంభించిన పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, నవంబర్ 12**
గాంధీ భవన్‌లో గాంధీజీ విగ్రహాల సేకరణ ప్రచార రథాన్ని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనది. తెలంగాణ ప్రభుత్వం ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని నిర్మించేందుకు పూనుకోవడంతో, దానికి సంఘీభావంగా లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ప్రచార రథ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, దీపక్ జాన్, గాంధీ విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్, గాంధీ గ్యాన ప్రతిష్ట వైస్ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజర్ అండ్ అడ్వైజర్ కె. రాజు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రథం ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గాంధీ తత్వం, ఆయన సత్యం-అహింసా సూత్రాలు ప్రజల్లోకి చేర్చే ప్రయత్నం చేపడుతున్నారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "గాంధీజీ ఆలోచనలే భారత ఆత్మ. నేటి సమాజంలో గాంధీ విలువలను ఆచరించడం అత్యంత అవసరం. లక్ష విగ్రహాల సేకరణ కార్యక్రమం ద్వారా యువతలో గాంధీజీ స్ఫూర్తిని ప్రేరేపిస్తాం" అన్నారు. ప్రభుత్వం నిర్మిస్తున్న గాంధీజీ విగ్రహం ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గౌరవం తెచ్చిపెడుతుందని ఆయన పేర్కొన్నారు.




ప్రచార రథం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పాఠశాలలు, కళాశాలలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయిలో గాంధీ స్ఫూర్తిని వ్యాప్తి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. గాంధీజీ చూపిన మార్గంలో సమాజం సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

- తెలంగాణ పోలీస్ హెచ్చరిక - సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచన
- అనుమానాస్పద లింకులు, కాల్స్‌పై నమ్మకం పెట్టొద్దని విజ్ఞప్తి - సైబర్ నేరాల నివారణలో ప్రజల సహకారం కీలకం

**హైదరాబాద్, నవంబర్ 12**
తెలంగాణ పోలీసులు ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను హెచ్చరించారు. ఇటీవల సైబర్ నేరాలు, ఫిషింగ్ లింకులు, నకిలీ కాల్స్ ద్వారా డబ్బు దోపిడీలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. "మంచిగా మాట్లాడుతున్నారనే కారణంతో ఎవరికీ వ్యక్తిగత వివరాలు ఇవ్వకండి, బ్యాంక్ ఖాతా సమాచారం లేదా %ూూ% పంచుకోవద్దు" అని పోలీసులు సూచించారు. తెలంగాణ పోలీస్ విభాగం విడుదల చేసిన అవగాహనా పోస్టర్‌లో, సోషల్ మీడియా పరిచయాలతో జాగ్రత్తగా ఉండడం, ఎవరినీ సులభంగా నమ్మకపోవడం, వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోకపోవడం వంటి ముఖ్య సూచనలు ఉన్నాయి. "డబ్బు రిఫండ్ లేదా ఆఫర్ పేరుతో కాల్ చేసినా, లింకులు పంపినా




వెంటనే నమ్మకండి. ఎప్పుడూ అధికారిక సమాచారాన్ని మాత్రమే ధృవీకరించండి" అని హెచ్చరించారు. సైబర్ నేరాల నుండి రక్షించుకునేందుకు ప్రజలలో అవగాహన అత్యంత అవసరమని అధికారులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరగాళ్లు కొత్త రకాల మోసాలకు పాల్పడుతున్నందున, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కి సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. "సైబర్ మోసాలపై అవగాహనే మీ రక్షణ" అనే నినాదంతో తెలంగాణ పోలీస్ విభాగం ఈ ప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. సోషల్ మీడియా, బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటిస్తే మాత్రమే మన ఆర్థిక భద్రత సురక్షితంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# డిసెంబర్ 6వ తేదీకి ఉగ్ర ప్రణాళిక!

- ఎర్రకోట దాడి వెనుక భయంకర కుట్ర
- డాక్టర్ ఉమర్ నబీని దర్యాప్తు అధికారులు గుర్తించిన కీలక లింకులు - టర్కీ ట్రిప్ తర్వాత ఉగ్రవాద మార్గంలోకి మారిన యువ డాక్టర్

**న్యూఢిల్లీ, నవంబర్ 12**
ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనకు పాల్పడిన సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ నబీ (28) డిసెంబర్ 6వ తేదీని లక్ష్యంగా చేసుకొని భారీ ఉగ్ర దాడి ప్రణాళిక సిద్ధం చేసినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేత దినం సందర్భంగా పెద్ద ఎత్తున ఉగ్రదాడి జరపాలని ఆయన భావించినట్లు ఆధారాలు బయటపడ్డాయి.

**దర్యాప్తు లోతుల్లో కొత్త వివరాలు**

ఎర్రకోట పేలుడు కేసులో సుమారు ఎనిమిది మందిని విచారించిన అనంతరం అధికారులు కీలక సమాచారాన్ని పొందారు. ఫరీదాబాద్ కేంద్రంగా పనిచేసే అంతర్రాష్ట్ర వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌తో డాక్టర్ ఉమర్ నబీకు సంబంధాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 360 కేజీల అమోనియం నైట్రేట్ కేసులో అరెస్టయిన మరో డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. ఆ అరెస్టులతో భయాందోళనకు గురైన ఉమర్ నబీ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నారు.

**టర్కీ ట్రిప్ నుంచి ఉగ్ర మార్గం**

2021లో ముజమ్మిల్‌తో కలిసి ఉమర్ నబీ టర్కీ పర్యటనకు వెళ్లినట్లు సమాచారం. ఆ ట్రిప్ అనంతరం ఆయన తీవ్రవాద భావజాలానికి లోనైనట్లు గుర్తించారు. టర్కీలో జైషే మొహమ్మద్ ఉగ్ర గ్రూప్ సభ్యులతో ఆయన సంబంధాలు ఏర్పరచుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. తిరిగి భారత్‌కు



వచ్చాక, అమోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వంటి పేలుడు పదార్థాలను సేకరించి ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ క్యాంపస్ సమీపంలో నిల్వ చేయడం ప్రారంభించాడు.

**డిసెంబర్ 6 కుట్ర వెనుక ఉద్దేశం**

తన సహచరులకు ఉమర్ నబీ డిసెంబర్ 6న జరపబోయే ఉగ్ర దాడి గురించి చెప్పినట్లు పోలీసులు చెబుతున్నారు. వాహన ఆధారిత ఇంప్రోవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు తయారు చేయడంలో నిపుణత సాధించిన ఆయన, ఇంటర్నెట్ ద్వారా బాంబ్ తయారీ పద్ధతులు నేర్చుకున్నాడు. సోమవారం రాత్రి దాడి చేసే ముందు ఢిల్లీలోని ఒక మసీదులో మూడు గంటల పాటు గడిపినట్లు ఆధారాలు లభించాయి. శ్రీనగర్‌లో జైషే మొహమ్మద్‌కు మద్దతుగా వెలిసిన పోస్టర్ల కేసు విచారణలో ఈ వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ గుట్టు పూర్తిగా బయటపడింది.

# మళ్లీ చర్చలోకి ప్రధాని మోదీ డిగ్రీ వివాదం

- ఢిల్లీ యూనివర్సిటీకి హైకోర్టు మూడు వారాల గడువు
- సీఐసీ ఆదేశాలపై అప్పీలు, జనవరి 16న తదుపరి విచారణ
- పారదర్శకత, ప్రజా ఆసక్తిపై వాదనలు మళ్లీ వేడెక్కనున్నాయి



**న్యూఢిల్లీ, నవంబర్ 12**
ప్రధాని నరేంద్ర మోదీ విద్యా అర్హతలపై కొనసాగుతున్న చట్టపరమైన వివాదం మరోసారి దేశ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రధాని మోదీ బ్యాచిలర్ డిగ్రీ వివరాలను బహిర్గతం చేయాలన్న పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టు ఈరోజు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో తమ అభ్యంతరాలను సమర్పించడానికి ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల గడువు ఇచ్చింది. చీఫ్ జస్టిస్ దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ్, జస్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు వెలువరించింది. ఆగస్టులో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై వేసిన అప్పీల్ ఆలస్యం అవుతున్నదని కోర్టు గమనించింది. ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ కేసుపై తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీకి వాయిదా వేసినట్లు హైకోర్టు ప్రకటించింది.

**సీఐసీ ఆదేశాలపై వివాదం**

ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను బహిర్గతం చేయాలన్న సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ ఆదేశాలను ఆగస్టు 25న సింగిల్ జడ్జి పక్కనపెట్టారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ మొత్తం నాలుగు అప్పీలు హైకోర్టులో దాఖలయ్యాయి. ఆర్టీఐ కార్యకర్త నీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, అడ్వకేట్ మొహమ్మద్ ఇర్షద్‌ల పిటిషన్లను ధర్మాసనం ప్రస్తుతం విచారిస్తోంది.

**పారదర్శకత వర్సెస్ వ్యక్తిగత హక్కులు**

ఆగస్టు తీర్పులో సింగిల్ జడ్జి "ప్రజా ఆసక్తికన్నా పారదర్శకత ముఖ్యమైనదే కాని, వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయడం వల్ల సెన్సేషన్ సృష్టించడం ఉద్దేశం కాదు" అని వ్యాఖ్యానించారు. అయితే, ఆర్టీఐ కార్యకర్తల వాదన ప్రకారం, ప్రధానమంత్రి వంటి ప్రజాప్రతినిధుల విద్యార్హతలు ప్రజలకు తెలియాల్సిన అంశమని అంటున్నారు. 2016 డిసెంబర్ 21న సీఐసీ, 1978లో బీఏ పాసైన వారి రికార్డులను పరిశీలించాలన్న ఆదేశాలు జారీ చేయగా, అదే ఏడాది మోదీ తన డిగ్రీ పూర్తిచేసినట్లు రికార్డుల్లో ఉంది.

# ఢిల్లీ పేలుళ్ల వెనక జైషే మహ్మద్ ప్రమేయం

**దర్యాప్తు సంస్థల అనుమానం**

**న్యూఢిల్లీ,నవంబర్12:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేదని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. హుండాయ్ ఐ20 కారులో నవంబర్ 10న జరిగిన పేలుడులో మృతుల సంఖ్య 12కు చేరింది. ఈ దారుణ ఘటన వెనుక జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు ఆధారాలు వెలుగుచూస్తున్నాయి. మసూద్ అజార్ (56) పాక్ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇండియాలో అనేక ఉగ్రదాడులకు జైషే పాల్పడింది. అజార్‌ను భారత ఏజెన్సీలు గతంలో పట్టుకున్నప్పటికీ ఎయిర్ ఇండియా ఐసీ814 హైజాకింగ్ తరువాత అతన్ని విడిచిపెట్టారు. 1999 డిసెంబర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు ఢిల్లీ నుంచి ఖాట్మండు వెళ్తున్న ఐసీ814 విమానాన్ని హైజాక్ చేసి అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా అఫ్గానిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. బందీల విడుదలకు ప్రతిగా అజార్, మరో ఇద్దరు ఉగ్రవాదులను ఇండియా విడిచిపెట్టింది. ఆ తర్వాతే 1999-2000లో జైషే మహ్మద్ సంస్థను అజార్ స్థాపించాడు. పాకిస్థాన్ నుంచి ఈ ఉగ్రసంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. 2001లో పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 పుల్వామా దాడిలో మసూద్ అజార్ ప్రమేయం ఉంది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 9 ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం కాగా, 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆయన పెద్ద సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఇందులో ఉన్నారు. అజార్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. తన కుటుంబసభ్యులు చనిపిపోయినందుకు తాను బాధపడటం లేదని, తాను కూడా వారితో చనిపోయి ఉంటే బాగుండేదని అజర్ అప్పట్లో వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో భారత్‌పై దాడులు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశాడు. కాగా, జైషే ఉగ్రవాద సంస్థ కొత్తగా జమాత్ ఉల్-మోయినాత్ అనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది. మహిళలను ఇందులో రిక్రూట్ చేసుకుని ఉగ్రవాదంపై శిక్షణ ఇస్తోంది. గత నెలలో పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్య అఫిరా బీబీ ఈ సంస్థ అడ్వయిజరీ కౌన్సిల్‌లో చేరింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయీద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

# పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశం

**ఎర్రకోట్ పేలుళ్లపై చర్చకు తిరస్కరణ**

**న్యూఢిల్లీ,నవంబర్12:**
ఎర్రకోట సమీపంలో పేలుడు అంశం బుధవారంనాడిక్కడ జరిగిన హోం వ్యవహారాలపై పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. అయితే దీనిపై చర్చించేందుకు చైర్‌పర్సన్ నిరాకరించారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, ఢిల్లీ పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన అంశాన్ని లేవనెత్తేందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు ప్రయత్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేసారు. అయితే అంశంపై చర్చ చేపట్టేందుకు కమిటీ చైర్‌పర్సన్ రాధా మోహన్ దాస్ నిరాకరించారు. దీనిపై సుమోటో ప్రకటన చేసేందుకు కూడా నిరాకరించారు. విపత్తు నిర్వహణ ఎజెండాపై పార్లమెంటరీ కమిటీ బుధవారంనాడు సమావేశమైంది. దీనిపై తమ అభిప్రాయాలు చెప్పేందుకు హోం మంత్రిత్వ శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్ ఫోర్స్ ÷ర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ క్యాంప్, హోం గార్డ్స్ డీజీలు హాజరయ్యారు.

# ఆచార్య కొలకలూరి ఇనాక్‌కి గురజాడ పురస్కారం

## 30న ప్రదానం చేయనున్నట్లు కమిటీ నేతల వెల్లడి



**విజయనగరం,నవంబర్12:** ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ కి ఈ సంవత్సర గురజాడ విశిష్ట పురస్కారాన్ని అందజేస్తున్నామని గురజాడ సాంస్కృతిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కాపుగంటి ప్రకాష్ తెలిపారు. బుధవారం ఉదయం గురుజాడ స్వగృహంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర రాయ్ చేతుల మీదుగా పురస్కారం అందచేస్తామని అన్నారు. మహాకవి గురజాడకు సమున్నత రీతిలో నివాళులు అర్పిద్దామనే సదుద్దేశం తో 2000 సంవత్సరంలో ప్రారంభించిన గురజాడ సాంస్కృతిక సమాఖ్య ప్రతి సంవత్సరం నవంబరు 30 వ తేదిన గురజాడ సాహితి చైతన్యోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులను గురజాడ విశిష్ట పురస్కారం తో గౌరవించుకోవడం ఆనవాయితీ గా వస్తుందన్నారు. ఇప్పటివరకు ఈ పురస్కారం తో జే వి సోమయాయులు, గొల్లపూడి మారుతి రావు, డా సి. నారాయణ రెడ్డి, కే. విశ్వనాద్, గుమ్మడి, షావుకార్ జానకి, మ్లలెమాల, అంజలి దేవి, రావి కొండల రావు, వంశి, భరణి, చాట్ల, మొదలి నాగభూషణ శర్మ, సుద్దాల, డా.. యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, శ్రీ గరికపాటి నరశింహారావు రావు, పద్మ విభూషణ్, డా ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, డైరెక్టర్ క్రిష్, గేయ రచయిత శ్రీ రామజోగయ్య శాస్త్రి , చాగంటి కోటేశ్వరరావు, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్ర బోస్, 28 నంది బహుమతుల గ్రహీత రంగస్థల నటులు మీగడ రామలింగ స్వామి గార్లను సత్కరించుకున్నామన్నారు. ఈ సంవత్సరం గురజాడ విశిష్ట పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కి అందజేస్తున్నామని ప్రకటించారు. నవంబరు 30 న జరిగే ఉత్సవం లో తెలుగు సాహిత్య రంగంలో వర్ధమాన కవులను గురజాడ ఉత్తమ సాహితీ పురస్కారం తో గౌరవించడం జరుగుతుంది. ఇందుకు గాను జాతీయ స్థాయి లో కవితలను ఆహ్వానించి అందులో 5గురిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందజేస్తామని వివరించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ గురించి తెలిపారు. వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ గా, ఆంద్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు గా వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్ లను ఎంపిక చేసే యుజిసి కమిటి సభ్యులు గా, 11 యూనివర్సిటీలకు బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ గా, ఎన్నో యూనివర్సిటీ లకు సెనేట్ సభ్యునిగా, డీమ్డ్ విశ్వ యూనివర్సిటీ లను పరిశీలించే కమిటి చైర్మన్ గా విద్యారంగం లో ఎన్నో ఉన్నతమైన పదవులు నిర్వహించారు. పద్మశ్రీ , కళా ప్రపూర్ణ, మహా మహోపాధ్యాయ, భాషా విశిష్ట, కళా రత్న వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ గౌరవ గుర్తింపులు, సాహిత్య అకాడమి మూర్తి దేవి, డా.వైఎస్ఆర్ లైఫ్ టైం పురస్కారం, అజో విభో పురస్కారం, ప్రపంచ తెలుగు మహాసభల లో 5 సార్లు సాహితి పురస్కారాలు, బోమిడాల ఫౌండేషన్ వారి సువర్ణ కంకణం ధారణం, వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో 100 కు పైగా సత్కారాలు, పురస్కారాలు స్వీకరించారు.

# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

### ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు

### అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష



**హైదరాబాద్,నవంబర్12:** కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదల శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్ల తో మంత్రి సచివాల యంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫ ల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు – నిర్మాణం – నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థిక పరమైన అవకతవకలు, ప్రణాళికా లోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవ కలు, నిర్లక్ష్యం వహించినం దుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని తెలిపారు.

సీడీఓ లోపాల ను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్‌స్టలెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్‌స్టలెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందు కొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# తమది పేదల ప్రభుత్వం

### - పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం - దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు

### - జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు





**అన్నమయ్య,నవంబర్12:** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్ గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటిం చారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహా ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇల్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహాప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎపికి మరో పెద్ద కంపెనీ రాక

### ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి



**అమరావతి,నవంబర్12:** ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైనప్పటి నుంచి విదేశీ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. తాజాగా మరో పెద్ద ప్రాజెక్ట్ రాష్ట్రాని రానుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 2019లో కొత్త కంపెనీలను ఆపేసిన ఆ ప్రాజెక్ట్.. ఈసారి తుపాన్‌లా భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతోందని ఆయన అన్నారు. దీనిపై గురువారం ఉదయం 9 గంటలకు మరిన్ని వివరాలు వెల్లడిస్తామని లోకేశ్ తెలిపారు. ÷శాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీలలో భారత పరిశ్రమల సమాఖ్య సదస్సు నిర్వహించనున్నట్టు మంత్రి లోకేశ్ చెప్పారు. పెట్టుబడులకు ఏపీ ఎంతో అనుకూలం అన్న మంత్రి.. ఈ సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించామన్నారు. ఇందుకోసం విదేశీ సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని స్పష్టం చేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రానికి రానున్నాయని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. అయితే.. రాబోయే పెట్టుబడులకు త్వరితగతిన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇందుకోసం తగిన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి రాబోతున్న వాటిలో ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు కీలకమని మంత్రి అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

### 25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం

### బిఆర్ఎస్ నేత కెటిఆర్ ఖేల్ ఖతం అన్న వివేక్



**మంచిర్యాల,నవంబర్12:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా భీమరం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్లు, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75? మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేద్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ.80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్? తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ప్రారంభించారు.

ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# ఢిల్లీ పేలుళ్లపై ముమ్మర దర్యాప్తు

### కనిపించకుండా పోయిన కశ్మీర్ డాక్టర్

### డా. నిసార్ ఉల్ హసన్ కోసం ముమ్మర గాలింపు

**న్యూఢిల్లీ,నవంబర్12:** ఢిల్లీ పేలుళ్ల అనంతరం ఓ కశ్మీరీ డాక్టర్ కనిపించకుండా పోవడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు డా. నిసార్ ఉల్ హసన్‌ను 2023లో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం డిస్మిస్ చేసింది. అయితే, ఢిల్లీ పేలుళ్ల ఘటన తరువాత అతడూ కనిపించకుండా పోవడంతో దర్యాప్తు సంస్థలు అప్రమత్తమయ్యాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, శ్రీనగర్‌లోని ఎస్ఎమ్‌హెచ్ఎస్ ఆసుపత్రిలో డా. హసన్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. అయితే, హర్యానాలోని ఫరీదాబాద్ కేంద్రంగా పన్నిన ఉగ్ర కుట్రతో డా. హసన్‌కు కూడా సంబంధం ఉన్నట్టు వెలుగులోకి వచ్చింది. ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ యూనివర్సిటీలో పనిచేస్తున్న కొందరు డాక్టర్లు ఈ ఉగ్రకుట్రకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డా. హసన్ కూడా అదృశ్యం కావడంతో దర్యాప్తు ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ఇక ఉగ్ర కుట్ర కేసులో తాము పూర్తిగా సహకరిస్తున్నట్టు అల్ ఫలాహ్ యూనివర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ పేలుళ్లకు వాడిన కారును డా. ఉమర్ ఉన్ నబీ నడిపినట్టు ఇప్పటికే తేలింది. ఈ పేలుడులో అతడు కూడా మృతి చెందాడు. అయితే, అతడి పేరిట మరో కారు కూడా రిజిస్టర్ అయి ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీ పేలుళ్ల కోసం ఈ కారును కూడా వాడినట్టు అనుమానాలు ఉన్నాయి. నకిలీ అడ్రస్‌తో 2017లో ఈ కారు రిజిస్ట్రేషన్ జరిగినట్టు పోలీసులు గుర్తించారు. ఢిల్లీ పేలుళ్ల వెనుక డాక్టర్‌ల నెట్‌వర్క్ ఉందని ఇప్పటికే బయటపడింది. ఈ నెట్‌వర్క్‌లో 9 లేదా 10 మంది ఉండొచ్చన్న అనుమానాలు ఉన్నాయి.ఎర్రకోట పేలుడు ఘటన తర్వాత హరియాణాలో ఫరీదాబాద్‌లోని అల్–ఫలాహ్ యూనివర్సిటీ వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ విద్యాసంస్థకు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ నిసార్ ఉల్ హసన్ కనిపించకుండా పోయాడు. గతంలో అతడిపై ఉగ్ర ఆరోపణలు ఉండటం గమనార్హం. దిల్లీ పేలుడు తర్వాత అల్–ఫలాహ్ యూనివర్సిటీలో దర్యాప్తు అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పలువురిని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ విద్యాసంస్థలో నిసార్ పనిచేస్తున్నట్లు గుర్తించారని తెలుస్తోంది. 2023లో అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పుడు అతడు కశ్మీర్‌లోని ఎస్ఎంహెచ్ఎస్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసేవాడు. ఉగ్రముఠాలతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో ఉద్యోగం నుంచి తీసేశారు. భద్రతకు సంబంధించిన కేసుల్లో శాఖాపరమైన విచారణ లేకుండానే సదరు ఉద్యోగిని విధుల నుంచి తప్పించేందుకు ప్రభుత్వానికి వీలు ఉంటుంది. ఆ తర్వాత అతడికి యూనివర్సిటీలో మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉద్యోగం లభించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఎర్రకోట పేలుడు తర్వాత అతడు కనిపించకుండా పోయాడని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అతడి జాడ కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉంటే.. అల్–ఫలాహ్ విశ్వవిద్యాలయం చుట్టూ వినిపిస్తోన్న కథనాల వేళ ఆ విద్యాసంస్థ స్పందించింది. 'మా సంస్థలో విద్యనభ్యసించి, పట్టభద్రులైన వారు భారత్, విదేశాల్లో ప్రముఖ ఆసుపత్రులు, సంస్థల్లో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతోన్న దురదృష్టకర పరిణామాలు మమ్మల్ని బాధించాయి. వాటిని మేం ఖండిస్తున్నాం. యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొన్ని ఆన్‌లైన్ సంస్థలు నిరాధార కథనాలు వ్యాప్తి చేయడంపై ఆందోళన చెందుతున్నాం అని ఒక ప్రకటనలో పేర్కొంది.

# కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

**హైదరాబాద్,నవంబర్12:** కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.

# హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు

## రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సోదాలు

**హైదరాబాద్,నవంబర్12:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లోని ఎయిర్ పోర్టులను పేల్చి వేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఆ జాబితాలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని వివి ధ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అందులో భాగంగా బస్ స్టాప్‌లు, దేవాలయాలు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇక బాలా నగర్ పీఎస్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్ స్టాప్‌లలోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే పబ్లిక్ ప్లేసెస్ వద్ద బాంబ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రద్దీ వేళ.. ఈ సోదాల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, తిరువనంతపురం ఎయిర్ పోర్ట్‌లు పేల్చేస్తామంటూ ఇండిగో ఎయిర్ లైన్స్ కార్యాలయానికి ఈ మెయిల్ అందింది. ఈ ఎయిర్ లైన్స్ అధికారులు వెంటనే ఎయిర్ పోర్ట్ ఉన్నతాధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఐదు ఎయిర్‌పోర్ట్‌ల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి. ఆ క్రమంలో ఆయా ఎయిర్ పోర్టుల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. అయితే సోమవారం అంటే.. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది మరణించారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. చాలా కాలం తర్వాత బాంబు పేలుడు సంభవించడం.. అదికూడా న్యూఢిల్లీలో కావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఈ బాంబు పేలుడు వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతుంది. అలాగే ఈ పేలుడు ఘటనలో అనుమానిత కారును ఫరీదాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఖండవాలి గ్రామం వద్ద పార్క్ చేసిన కారును గుర్తించారు. అనుమానిత కారు నెంబర్ ఆఒ 10 అఐ 0458గా గుర్తించారు. డాక్టర్ ఉమర్ పేరుపై ఈ ఎకో స్పోర్ట్స్ కారు రిజిస్టర్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు.

# ఢిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయిల్ బాసట

## అవసరమైన సాయం చేస్తామన్న ప్రధాని నెతన్యాహు



**న్యూఢిల్లీ,నవంబర్12:** ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని మరోసారి కలవరపెట్టిన సందర్భంగా ఇజ్రాయిల్ భారత్‌కు మద్దతు తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ‘ మా ప్రియమైన మిత్రుడు నరేంద్రమోడీకి, భారతదేశంలో ధైర్యవంతులైన ప్రజలకు.. నేను, ఇజ్రాయిల్ ప్రజలు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాద సమయంలో ఇజ్రాయిల్ మీతో బలంగా నిలుస్తుంది‘ అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భారత్, ఇజ్రాయిల్ పురాతనమైన నాగరికతలు అయినప్పటికీ, అవి ఒకే రకమైన కఠిన పరీక్ష అయిన ఉగ్రవాదంతో బాధపడుతున్నాయి, రెండు దేశాలు ఉగ్రవాదానికి ఎప్పటికీ లొంగిపోవని నెతన్యాహూ అన్నారు. భారత్, ఇజ్రాయిల్ శాశ్వత సత్యాలపై నిలబడే పురాతన నాగరికతలు, దాడులు మన నగరాలను తాకవచ్చు కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేవు, మన దేశాలు వెలుగులు మన శత్రువుల చీకటిని అధిగమిస్తాయి అని ఆయన అన్నారు.

ఈ దాడిలో పాకిస్తాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఢిల్లీ మాత్రమే కాకుండా గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో కూడా దాడులు చేయాలని ఈ ఉగ్ర డాక్టర్లు ఎ÷–లాన్ చేశారు. ఆత్మాహుతికి పాల్పడిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భావిస్తున్నారు. ఇప్పటికే మరో ముగ్గురు డాక్టర్లు షహీన్ సయీద్, ముజ్మిల్ షకీల్ గనాలే, అదీల్ రాథర్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. నెతన్యాహుకు ముందు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ కూడా భారత్ దేశానికి సంఘీభావం తెలిపారు. ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్‌లో చనిపోయిన అమాయక బాధిత కుటుంబాలకు ఇజ్రాయిల్ తరుపున సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ కూడా ఈ దాడిని ‘హృదయ విదారకమైంది‘గా అభివర్ణించారు.

# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**- కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు - తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేసిన అధికారులు**

**అన్నమయ్య,నవంబర్12:** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్‌ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ఎ÷–లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించ డానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అను మానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# కాలచక్ర మహాధిక్షా ఉత్సవం ప్రారంభం

**- భూటాన్ రాజులతో ప్రధాని మోడీకి గౌరవ అవకాశం**

**- జేక్ హెన్‌పో ఆశీర్వాదంతో ఆధ్యాత్మిక శోభ - గ్లోబల్ పీస్ ప్రేయర్ ఫెస్టివల్‌లో విశ్వ శాంతి సందేశం**





**థింపూ, నవంబర్ 12**
ప్రధాని నరేంద్ర మోడీ భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంయెల్ వాంగ్‌చుక్ మరియు మాజీ రాజు ఫోర్త్ ద్రుక్ గ్యాల్పో సమక్షంలో కాలచక్ర మహాధిక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జేక్ హెన్‌పో మహాస్వామి అధ్యక్షత వహించగా, విశ్వ బౌద్ధ సంప్రదాయంలో ఇది అత్యంత ప్రాముఖ్యత గల ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిలిచింది. భూటాన్‌లో జరుగుతున్న ఈ మహోత్సవం ద్వారా బౌద్ధ సన్యాసులు, పండితులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు ఒకే వేదికపై చేరి శాంతి, సహనానికి సంకేతంగా “కాలచక్ర” భావనను ఆచరణలోకి తెచ్చారు. ప్రధాని మోడీ పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక చారిత్రక ప్రాధాన్యాన్ని తెచ్చింది.

కాలచక్ర సాధన బౌద్ధంలో సమయ చక్రాన్ని సూచిస్తూ, ప్రపంచంలో సమతుల్యత, శాంతి మరియు మానవతా విలువల స్థిరత్వాన్ని సూచిస్తుంది. జేక్ హెన్‌పో ఆశీర్వాదంతో ప్రారంభమైన ఈ మహాధిక్షా ఉత్సవం, ప్రపంచానికి భూటాన్ నుంచి ఒక ఆధ్యాత్మిక శాంతి సందేశాన్ని అందించింది. ఈ కార్యక్రమం “గ్లోబల్ పీస్ ప్రేయర్ ఫెస్టివల్” లో భాగంగా కొనసాగుతోంది. బౌద్ధ తత్త్వంపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు, ధ్యాన కార్యక్రమాలు, శాంతి యజ్ఞాలు జరగనున్నాయి. బౌద్ధ ధర్మం ద్వారా విశ్వంలో శాంతి స్థాపనకు భూటాన్ ఈ ఉత్సవం ద్వారా మార్గదర్శకంగా నిలుస్తోంది.

# గతంలో వారిపట్ల తప్పుగా వ్యవహరించా...

**అమరావతి,నవంబర్12:** ఎపికి చెందిన రిటైర్ట్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తాను చేసిన తప్పులకు సారీ చెబుతూ సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. ఐఆర్‌ఎస్ అధికారి జాస్తి కృష్ణకిషోర్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. సర్వీసులో ఉండగా వారిపట్ల తాను అనుచితంగా ప్రవర్తించానని, అందుకు చింతిస్తున్నానని వీడియోలో పేర్కొన్నారు. ఆయన వీడియోలో మాట్లాడుతూ.. గతేడాది సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్‌కు గురయ్యాను. ఏం తప్పు చేశాననే అంశంపై తీవ్రంగా ఆలోచించా.. 30 ఏళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశా.. నా సర్వీస్‌లో ఒక్క రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు.. చట్టానికి విరుద్ధంగా ఏనాడూ ప్రవర్తించలేదు.. 2000–2004 వరకు గుంటూరు, విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేశా.. గుంటూరు, విజయవాడకు చేసిన సేవలు నన్ను హీరోని చేశాయి, కానీ.. ఒక్క తప్పుతో హీరోగా ఉన్న నేను విలన్‌గా మారిపోయి.. సమాజం పెట్టిన టెస్టులో నేను ఫెయిల్ అయ్యాను. తప్పు చేశాననే భావనతోనే ÷ఎఖాకు అప్లయ్ చేశాను.

# శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు

## 3కోట్ల ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టివేత




**హైదరాబాద్,నవంబర్12:** శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ.3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు దీని వెనుక ఎవరైనా ఉన్నారా ? అనే వివరాలను రాబట్టే పనిలో అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# భర్త పోయిన రోజే ఇల్లు దగ్ధం

## పుట్టెడు దుఖఃంలో వీధిన పడ్డ గిరిజన మహిళ

**అల్లూరి,నవంబర్12:** కట్టుబట్టలతో గిరిజన మహిళ వీధినపడింది. రాజవొమ్మంగి మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ, మిరియాలవీధి గ్రామానికి చెందిన కుంజం సత్యవతి అనే గిరిజన మహిళ సత్యవతి భర్త పెద్దకాపు (58) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. భర్త దహన సంస్కారాలను నిర్వహించి తీవ్ర విషాదంలో ఉన్న సమయంలోనే ఆ మరణ బాధ నుండి కోలుకోక ముందే అదే రోజు తెల్లవారుజామున అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో వస్తువులు, డబ్బులు, బంగారం సర్వస్వం కాలిపోయి బూడిదవ్వడంతో గిరిజన మహిళ కట్టుబట్టలతో వీధిన పడింది. సత్యవతి ఇద్దరు పిల్లలు వివాహాలు చేసుకొని వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. 11 తేదీ మంగళవారం భర్త పెదకాపు మరణించగా తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అవడంతో ఆ కుటుంబానికి తీవ్ర బాధ ఏర్పడిందని గ్రామ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు వివరించారు. ఒకే రోజు రెండు దుర్ఘటనలతో జీర్ణించుకోలేకపోతున్నానని గిరిజన మహిళ సత్యవతి రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. బాధిత కుటుంబాన్ని జడ్డంగి పీహెచ్సీ వైద్యాధికారి పావని, పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామ సర్పంచ్ దాసరి నాగు సత్యవతి కి ప్రభుత్వం తరపున 25 కేజీల బియ్యం, పంచదార, నూనె, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. సత్యవతికి పంచాయతీ తరపున సహకారం అందిస్తామని సర్పంచ్ నాగు తెలిపారు.

## నల్లగొండలో వికలాంగుల

# సంక్షేమానికి కొత్త దిశ

**- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక వైకల్య గూర్చి కేంద్రం ప్రారంభం**

**- సదరం శిబిరం ద్వారా సౌకర్యాలు, సేవలు ఒకే చోట**

**- ప్రతి దివ్యాంగుడికి గౌరవప్రదమైన జీవితం లక్ష్యంగా ప్రభుత్వం**



**నల్లగొండ, నవంబర్ 12**
నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేక వైకల్య గూర్చి జాతీయ కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన ఈ కేంద్రం ద్వారా వికలాంగులు తాము అవసరమయ్యే చికిత్సలు, పరీక్షలు, పునరావాస సేవలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ఒకే చోట పొందే అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కేంద్రం వికలాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వ కట్టుబాటును ప్రతిబింబిస్తుందని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, “సమాజంలోని ప్రతి వర్గానికి సౌకర్యాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. ముఖ్యంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక పథకాలు, వైద్య సేవలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారిని ఆత్మవిశ్వాసంతో నిలబెట్టడం లక్ష్యం” అని అన్నారు. ఈ సదరం శిబిరం ద్వారా రోజువారీ కార్యకలాపాలు సులభతరం అవుతాయని, తక్కువ సమయంలో మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా శారీరక, మానసిక వైకల్యాలతో బాధపడుతున్న వారికి ప్రత్యేక సలహాలు, థెరపీ, పరికరాల పంపిణీ వంటి సేవలు అందించబడతాయని అధికారులు తెలిపారు. విద్యార్థులకు, ఉద్యోగార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయబోతున్నామని కూడా వెల్లడించారు. అంతేకాకుండా, ప్రభుత్వ పథకాల వివరాలు, దరఖాస్తు ప్రక్రియలను కూడా ఈ కేంద్రం ద్వారా సులభతరం చేయనున్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పలు చర్యల్లో ఇది మరొక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు గౌరవప్రదమైన జీవితం గడపడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమాన అవకాశాలు, సమాన గౌరవం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.

# అటవీ అధికారులపై గ్రామస్థుల దాడి

**నల్లగొండ,నవంబర్12:** నల్గొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్ట వద్ద ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థులు దాడి చేశారు. అటవీభూములు దున్నుతున్నారనే సమాచారంతో వెళ్లిన వారిపై గ్రామస్థులు దాడికి తెగించారు. గువ్వలగుట్ట వద్ద అటవీశాఖకు చెందిన భూములను గ్రామస్థులు దున్నుకుంటున్నారనే సమాచారంతో అధికారులు బుధవారం సాయంత్రం అక్కడికి వెళ్లారు. పట్టా కాగితాలు చూపించి దున్నుకోవాలని స్పష్టం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు.. అటవీ అధికారులు, సిబ్బందిపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గ్రామస్థుల దాడిలో ఆరుగురు అటవీ సిబ్బందికి తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

## మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం



ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది.

ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

# ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు



భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భం గా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినం దనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

# నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తో పాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ.7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుం టున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కి స్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

## ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్




నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.

# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి, ఎప్పుడూ యూనిక్‌గా




ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!

# మహేశ్ బాబు, జక్కన్న టీం ఎస్‌ఎస్‌ఎంబీ 29 ఈవెంట్ ఏర్పాట్లు చూశారా..?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు, గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్‌ఎస్ రాజమౌళి కాంబోలో ఎస్‌ఎస్‌ఎంబీ 29 వస్తోన్న విషయం తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో గ్లోబ్ ట్రోటర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్విరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీ టైటిల్ లాంచ్ ఈవెంట్ నవంబర్ 15న రామోజీ ఫిలింసిటీలో గ్రాండ్‌గా జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేకర్స్ అండ్ టీం ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమైంది. మహేశ్ బాబు, జక్కన్న అభిమానులు, మూవీ లవర్స్ భారీ సంఖ్యలో వచ్చే అవకాశముండటంతో విశాలమైన స్థలంలో స్టేజ్, స్క్రీన్ల ఏర్పాటు చేయడంతోపాటు వాహనాల పార్కింగ్ సహా ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్‌ఎస్‌ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారని వార్తలు కూడా వచ్చాయి. ఈవెంట్‌కు ఏర్పాటుకు సంబంధించిన కొన్ని ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఈ ఫొటోలపై మీరూ ఓ లుక్కేయండి మరి. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# శివలో బాలనటి నేడు యూఎస్‌లో సెటిల్

## ఆనాటి సన్నివేశాన్ని గుర్తు చేసిన ఆర్జీవీ

శివ' సినిమాలోని సైకిల్ ఛేజ్ సీక్వెన్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. అందులో కనిపించిన బాల నటి సుష్మ ఇప్పుడెలా ఉందో తెలియజేస్తూ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫొటో పంచుకున్నారు. యూఎస్‌లో ఏఐ, కాగ్నిటివ్ సైన్స్‌లో రీసెర్చ్ చేస్తుందని తెలిపారు. సుష్మ.. నువ్వు సాహసోపేతమైన సన్నివేశాల్లో నటించావ్. ఆ రిస్కీ షాట్‌తో నువ్వు ఎంతగా భయపడ్డావో ఓ దర్శకుడిగా అప్పుడు నాకు తెలియదు. ఇప్పుడు మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నా. అంగీకరించుఅని ఆమెకు విజ్ఞప్తి చేశారు. హీరో అన్నయ్య కూతురిగా నటించింది సుష్మ. ఆ చిన్నారిని కథానాయకుడు ఆస్పత్రికి తీసుకెళుతుండగా విలన్ల గ్యాంగ్ వెంబడిస్తుంది. ఆ ఛేజ్ సీక్వెన్స్‌ను ఎలాంటి డూప్ లేకుండా షూట్ చేసినట్టు నాగార్జున తెలిపారు. ఆయన హీరోగా ఆర్జీవీ తెరకెక్కించిన ఈ హిట్ మూవీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈతరం ప్రేక్షకులను అలరించేందుకు 14న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుష్మపై పోస్టు పెట్టారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# గిరిజన

## జిల్లా అభివృద్ధికి ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలి,

### అక్రమ ఇసుక ట్రాక్టర్లను,ఇసుక రవాణాను అడ్డుకోవాలి ...

### గిరిజన సంక్షేమ హాస్టళ్లు పనితీరు మెరుగు పరచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి ....

### దిశా కమిటీ చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్






**తొవ్వ ,ప్రతినిధి , నవంబర్ 12:**
గిరిజన జిల్లా అభివృద్ధికి అధికారులు అంకితభావము తో చిత్తశుద్ధితో పనిచేయాలని పార్లమెంట్ సభ్యులు దిశా చైర్మెన్ పోరిక బలరాం నాయక్అన్నారుజిల్లా అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ పథకాలు పని తీరు సమగ్ర అభివృద్ధి పై జరిగే దిశా సమావేశం బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఐ డి ఓ సి లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి చైర్మన్ ఎంపీ బలరాం నాయక్ ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై , మాట్లాడుతూ జిల్లాకు ధాన్యం కొనుగోలు, నిలువలపై జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ప్రత్యామ్నాయ మౌలిక సదుపాయాలు, అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యంను కొనుగోలు కేంద్రాల సంఖ్య ప్రజావాసరాల దృష్ట్యా అట్టి సంఖ్య ను పెంచి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఉన్న 14 రైస్ మిల్లులలో డిఫాల్ట్ రైస్ మిల్లులను సీజ్ చేయాలని అన్నారు. అట్టి మిల్లులపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వారి యొక్క బకాయిలు రికవరీ చేయాలని అన్నారు. అటువంటి వేరే ఇతర ప్రాంతంలో రైస్ మిల్లుల నిర్మాణానికి సంబంధించి పర్మిషన్ ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
మైనింగ్ శాఖకు సంబంధించి జిల్లాలో 63 లీజులు నడుస్తున్నాయని 13 క్రషర్లు నడుస్తున్నాయని 14 కోట్లు రెవెన్యూ చేసుకున్నామని సి.సి కెమెరాల పర్యవేక్షణలో నడవాలని అన్నారు. పర్మిషన్లు అన్ని ఆన్ లైన్ ద్వారా చేయాలని అన్నారు. వాగులలోని ఇసుక తవ్వకాలకు సంబంధించి టోకెన్ లు లేకుండా వాగులలో ఇసుక అక్రమ రవాణా చేయవద్దని, రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ ఒక సిస్టం ప్రకారం ఇసుక తవ్వకాలకు పర్మిషన్లు ఇవ్వాలని అన్నారు. ఆన్ లైన్ లోనే ఇసుక తవ్వకాలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం జిల్లాలోని ఇసుక వనరులను వాడుకొని పేదలకు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. అక్రమ ఇసుక ట్రాక్టర్లను,ఇసుక రవాణాను నియంత్రించాలని అన్నారు.జిల్లాలో గంజాయి, బెల్లం అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ఎక్సైజ్ శాఖ వారు పోలీసు శాఖ వారితో సమన్వయం చేసుకుంటూ నిర్మూలించాలని అన్నారు..జిల్లాలో మద్యం ఎం.ఆర్.పి రేట్ల కంటే అధిక ధరలకు అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలలో గంజాయి సాగు, బెల్లం అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. మన జిల్లా వద్ద సాగు లేకున్నా వేరే సరిహద్దు ప్రాంతాల నుండి గంజాయి, బెల్లం అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు.విద్య శాఖ పై సమావేశంలో కాస్మోటిక్ చార్జీలను ఎప్పటి వరకు ఇవ్వాలని, గడ్డి మందు కేవలం రైతులకు మాత్రమే ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించాలని, క్షణికావేశంలో యువత గడ్డి మందు త్రాగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రజల్లో గడ్డి మందు పై అవగాహన కల్పించాలన్నారు,మహబూబాబాద్ పట్టణంలోని అన%శీ%తారం మోడల్ పాఠశాలలో జరిగిన సంఘటనకు ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు..విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బాధ్యతయుతమైన చదువు నేర్పించే ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఆ పాఠశాల విద్యార్థులకు విద్య పై ఆసక్తి కలిగేలా చూడాలని అన్నారు.జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల హాజరును బట్టి పాఠశాలలకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యార్థుల అడ్మిషన్, హాజరు శాతం పెంచాలని అదే విధంగా క్యాంపులు నిర్వహించి ప్రభుత్వం తరపున విద్యార్థులకు లబ్ది చేకూరే పథకాల అమలు ప్రజలకు వివరిస్తూ పాఠశాలల్లో అడ్మిషన్ పెంచాలని అన్నారు.పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం భూ సమస్యను పరిష్కరించి, నూతన నవోదయ విద్యాలయం నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మాట్లాడుతూ చైర్మన్ ఎంపీ, ఎమ్మెల్యేలు, తెలిపిన సూచనలు సలహాలు సంబంధిత అధికారులకు తెలియపరచి సమస్యల పరిష్కారం చేసి జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేస్తూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, డి.ఆర్.డి.ఏ మధుసూదన రాజు, హౌసింగ్ ఎస్.ఈ హనుమయ్య, జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల మేకలకు నట్టల మందులు పంపిణీ చేయాలి

**జిఎంపిఎస్**



యాదాద్రి జిల్లా :వలిగొండ: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 12:
వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో గొర్రెల మేకల సమస్యలపై స్థానిక ప్రాథమిక పశువైద్యశాల అధికారి వై.రేఖ కు జిఎమ్ పీస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిఎంపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు నారి వెంకటేష్ లు మాట్లాడుతూ గ్రామంలో గొర్రె,మేకలకు నట్టల మందులు ప్రభుత్వము ఇవ్వక మూడు సంవత్సరాలు గడుస్తుందని గొర్రెలకు మేకలకు మందులు అందక కాపరులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గొర్రెల మేకలకు మూతి వాపు టీకాలు గొర్రెల మందల వద్దకు వెళ్లి టీకాలు ఇవ్వాలని ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపరులకు 5000 పింఛన్లు ఇవ్వాలని గ్రామ సొసైటీ కి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ గ్రామ కమిటీ సభ్యులు కుందారపు రమేష్ నారి రామనరసయ్య, కవిడే మల్లయ్య, కుందారపు నరసింహ, కొమ్ము యాదయ్య, నారి జంగయ్య, ఐలయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముగ్గురికి రిమాండ్



తొవ్వ ,తొర్రూరు, నవంబర్ 12:
మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన ఎస్సై జి ఉపేందర్.తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్కు చెందిన శివార్ల ఎల్లమ్మ ఇంట్లో అక్టోబర్ 16న ఎల్లమ్మ కుటుంబ సభ్యులు వరంగల్కు బంధువులను ట్రైన్ ఎక్కించడానికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ.1.90 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.ఈ ఘటనపై ఎల్లమ్మ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా,ముగ్గురు,అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాగా, విచారణలో వారు చేసిన దొంగతనాలను అంగీకరించగా, వెండి వస్తువులు మరియు జద్చర్ల, పర్వతగిరి ప్రాంతాల్లో చోరీ చేసిన రాగి, ఇత్తడి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయినవారు పొన్నాల శివశంకర్,సత్యనారాయణపురం, (పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), తన్నీరు శివ (స్వరూప్ నగర్, ఉప్పల్, హైదరాబాద్), పొన్నాల రేణుక (సత్యనారాయణపురం, పాల్వంచ) అని పోలీసులు తెలిపారు.ముగ్గురినీ కోర్టులో హాజరు పరిచి ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్ కు తరలించడం జరిగిందని. తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపినారు.

## జల్సాలకు పాల్పడి దొంగతనాలు చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన ఎస్సై సిహెచ్ .రఘుపతి.

ఖానాపూర్, నవంబర్ 12 తొవ్వ న్యూస్:
ఖానాపురం మండలంలో గొర్రె పొట్టేలను దొంగలిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. కొన్ని రోజులుగా గొర్రెలను ఎత్తుకెళ్తూ ప్రజలకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న దొంగలను పట్టుకొని వాళ్ల నుంచి సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. దొంగల అరెస్ట్ కు సంబంధించిన వివరాలను ఖానాపురం ఎస్సై సిహెచ్ రఘుపతి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఖానాపురం మండల కేంద్రంలో రాత్రి సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పెద్దమ్మ గడ్డ తండా శివారు నలుగురు యువకులు ఆటోలో రెండు గొర్రె పొట్టేళ్లతో ఉండగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న దొంగతనం అనుమానంతో వారిని ఆపి పోలీసులు విచారించగా నవభారత్ పాల్వంచకు చెందిన మాలోత్ శివ, భూక్య అభిరామ్, గుడిబండ్ల రాము మాల బంజర కు చెందిన ద్రాక్ష సుధాకర్ తామే దొంగతనాలు చేశామని అంగీకరించినట్లు ఎస్ఐ తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడిన నలుగురు కూడా 25 సంవత్సరం లోపు వారే. దొంగతనం చేసి ఎత్తుకెళ్ళి వాటిని గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మతో వచ్చిన డబ్బుతో జల్సాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నిందితుల వద్ద నుండి 25 వేల నగదు రికవరీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వారి నుండి ఆటో, నాలుగు సెల్ ఫోన్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తము జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. (

# ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం

## వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలి

## రైతులు ప్రభుత్వ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 12:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ధాన్యం సేకరణలో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు పాల్పడ్డ కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారుబుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మండలంలోని, రామన్నగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో (255) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్స్ లో అన్ని వసతులు






సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండా ముందస్తు సమాచారం అందిస్తూ రైతులను అప్రమత్తం చేయాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరగా రావడం కోసం నివేదికలు పంపాలన్నారు, కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, అందుబాటులో ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ధాన్యం తరలింపు విషయంలో పూర్తి అవగాహన కల్పించాలని ఎఫ్ క్యూ నాన్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలనీ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చి లబ్ధి పొందుతారని సూచించారు,ధాన్యం రవాణా విషయంలో వాహనాలను నిత్యం సిద్దంగా ఉంచుకోవాలని, హమలీలు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,వ్యవసాయ, సహకార, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ, ఐకెపి పౌరసరఫరాలు, తహసీల్దారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ జిల్లా లక్ష్యం విజయవంతంగా నిర్వహించి, కొనుగోలను పూర్తిచేయాలని సూచించారు,అలాగే ప్యాడి,పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల విషయంలో ఇప్పటికే క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటూ కొనుగోలను నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగాకేజీబీవీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ గది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై అవగాహన కల్పించి సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పై కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు అవసరమైన విద్య బోధనలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనీ సూచించారు, ఈ తనిఖీలల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ చందా నరేష్, ,సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# పంట నమోదు,ఎరువుల పంపిణి కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

## -కోరం కనకయ్య.

బయ్యారం,తోవ్వ,నవంబర్ 12.

మండలంలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని అధిగమించేందుకు ప్రతి రైతుకు పంట నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డు అందించి వాటి ద్వారా ఎరువులు,విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట రైతు వేదిక హాలులో జరిగిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతుల ఎరువులు,విత్తనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రోల్ మోడల్ గా చేసేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు వినూత్నంగా ఆలోచించి,ప్రతి రైతుకు కార్డు అందించి




దాని ద్వారానే రైతులకు ఎరువులు,విత్తనాల పంపిణీ సరఫరా చేయడం జరుగుతుందని, రాబోయే కాలంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సాగు చేసే ప్రతి రైతుకు ఎరువుల పంపిణి కార్డు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఆయా క్లస్టర్లలోని వ్యవసాయ అధికారులు ఆయా రైతులకు కార్డులు అందించి ఎటువంటి ఎరువులు, విత్తనాలు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఎమ్మెల్యే తెలిపారు.దీనినే రాష్ట్రంలో రోల్ మోడల్ గా ప్రతి సాగు రైతుకు కార్డు ద్వారా పంపిణీ చేసి ఎటువంటి విత్తన, ఎరువుల కొరత లేకుండా చూడటం జరుగుతుందని తెలిపారు. రైతు కార్డు ద్వారా వారు పండించిన పంటలను విక్రయించేందుకు సులభతరంగా ఉండి ఏ ఏ పంటలు వేస్తున్నారో ఏ మేరకు ఎరువులు అవసరం ఉంటుందో వ్యవసాయ అధికారుల వద్ద డెటా ఉంటుందని తెలిపారు.దీని రూపకల్పన చేసిన ఏవో రాజును ఎమ్మెల్యే అభినందించారు.దీనిని రాష్ట్రంలో రోల్ మోడల్ గా ప్రవేశపెట్టేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ప్రత్యేక కార్యాచరణ తీసుకోనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో దీపిక,మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు తేజస్విని,అఖిల్,మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

తొవ్వ ,ఖానాపూర్, నవంబర్ 12

మన అభిమాన నాయకులు అభివృద్ధి ప్రదాత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో బుధరవుపేట గ్రామానికి సీఎంఆర్ఎఫ్ 4 చెక్కులు 91000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రావడం జరిగింది లబ్ధిదారులు నన్నెబోయిన అనసూర్య 20,000 ,తండ జోష్ణ20,000ఎస్.కె.యాకుబ్బి 26000, బండారి శ్రావణి 25000, రూపాయలు రావడం జరిగింది వీటిని బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగిడివెంకటేశ్వర్లుఆధ్వర్యంలోలబ్ధిదారులకుఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లా గౌడ్ కిసాన్ సెల్ ఖానాపూర్ మండల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్,ఖానాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. లాల్ సాహెబ్ నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ నెంబర్ గిరగని నర్సయ్య ఖానాపూర్ మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న (పులి) బుధరావుపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నరగాని సమ్మయ్య,కార్యదర్శి కోడి శ్రీశైలం,బుధరావుపేట ఓబీసీ సెల్ అధ్యక్షుడు కమ్మంపాటియాకన్న మాజీ వార్డునెంబర్ చాంద్ పాషా సీనియర్ నాయకులుగుడిసె సూరయ్య,కపూర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సూచనతో క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

తొవ్వ, నర్సింహులపేట, నవంబర్12

తెలంగాణ అండర్ -19 తైక్వాండో 40 కేజీల విభాగంలో జాతీయ జట్టుకు మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి గ్రామానికి చెందిన కొత్త ఎల్లయ్య,సమత దంపతుల కుమార్తె లావణ్య వచ్చే నెలలో జమ్మూ కాశ్మీర్ లో జరగబోయే నేషనల్ గేమ్స్ లో ఆమె పాల్గొననుంది.ఈ సందర్భంగా స్థానిక డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ సూచన మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా మధు ఆమెకు ఆర్థిక సాయం అందజేసారు.లావణ్య ఎంపిక పట్ల ఆమెకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గొర్ల కాపరి ఊదరి యాదగిరి మృతి

తొవ్వ, నర్సింహులపేట, నవంబర్. 12



నర్సింహులపేట గ్రామానికి చెందిన ఊదరి యాదగిరి, తండ్రి : వెంకటయ్య , వయసు (64) సంవత్సరాలు, కులం యాదవ అను గొర్ల కాపరి (రైతు) అనునతడు మృతి చెందిన సంఘటన నరనింహులపేట శివారులోని చెన్నూరి నరనింహారెడ్డి పామాయిల్ తోటలో బుధవారం చోటు చేసుకున్నది. రోజు మాదిరిగానే గొర్రెలు మేపడానికి వెళ్లిన ఉదయ యాదగిరి నరసింహుల పేట శివారులో గల చెన్నూరి నరసింహారెడ్డి పామాయిల్ తోట వద్ద చనిపోయి పడి ఉన్నాడని సమాచారం మేరకు కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా శరీరంపై విద్యుత్ షాక్ తగిలి కాలిన గాయాలతో చనిపోయి ఉండగా గమనించి, తన తండ్రి మరణం పై కరెంట్ షాక్ తగిలి చనిపోయినట్లు అనుమానం ఉన్నదని యాదగిరి కుమారుడు ఊదరి అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ ఐ సురేష్ తెలిపారు

# మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్నకు ఘన నివాళి




తొవ్వ తొర్రూరు,నవంబర్ 12:

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వేముల వెంకన్న అమెరికాలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఆయన స్మృతిలో బుధవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన తిరుపతిరెడ్డి, వారికి ఆత్మీయంగా ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...వేముల వెంకన్న ప్రజల సేవలో అంకితభావంతో పనిచేసిన నాయకుడు అని ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చుంచు సంతోష్, సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలు ఎరువుల దుకాణాల తనిఖీ

## మానుకోట డివిజన్ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు


## మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న



**కేసముద్రం,నవంబర్ 12,తొవ్వ:**మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు బుధవారం కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తో కలిసి పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ... ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,ఇన్వైస్టులు, పి ఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్,గోడౌన్ బ్యాలెన్స్,స్టాక్ బోర్డు తనిఖీ చేయడం జరిగింది,అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి వెంకన్న మాట్లాడుతూ... ప్రతి డీలరు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని,ప్రతిరోజు ఎరువుల నిలువలను మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని తెలియజేశారు.ప్రతి డీలర్ ఎరువుల నియంత్రణ చట్టం 1985 లోబడి వ్యాపారం చేసుకోవాలని వారు సూచించారు,స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ పి ఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్,గోడౌన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డ్ బాలన్స్ సమానంగా ఉండేటట్టు చూసుకోవాలని వారు తెలియజేశారు, అతిక్రమించిన డీలర్ల పై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

# అయ్యప్ప స్వాములకు శబరిమలై యాత్ర కి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

**... టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది నర్రి స్వామి**



తొవ్వ నవంబర్ 12.సంస్థాన్ నారాయణపూర్ : రాష్ట్రవ్యాప్తంగా సామాజిక చైతన్య లక్ష్యంగా సామాజిక న్యాయమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయుచునే ఎన్నో సేవా కార్యక్రమాలు చేయుచున్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ సిద్దిపేటలోని జిల్లా పర్యటనలో భాగంగా అయ్యప్ప దేవాలయంలో మాట్లాడుతూ శబరిమలై అయ్యప్ప స్వాములకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సదుపాయాలని కల్పించాలని ఉచిత రవాణా వసతులను ఏర్పాటు చేయాలని శబరిమలై కొండ పైకి వెళ్ళేటప్పుడు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నామని తెలియజేశారు న్యాయవాదులకు రక్షణ చట్టాల కోసం ఉద్యమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట కోర్టు మాజీ అధ్యక్షుడు దేవునూరి రవీందర్ , పునేందర్,అయ్యప్ప స్వాములు, మణికంఠ స్వామి, అన్నదాన ప్రభువు గాపేరుగాంచిన లింగారెడ్డి స్వామి, మల్లేష్ స్వామి, గ్యార రవి, తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు.. చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 12**

రామన్నపేట మండల పరిధిలోని శోభనాద్రిపురం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం తో రామన్నపేట పోలీసు [illegible]





నిర్వహించారు.శోభనాద్రిపురం గ్రామా శివారులో రెండు ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్ లను పట్టుకున్నారు. వారు శోభనాద్రపురం గ్రామానికి చెందిన పాల నరేష్ తండ్రి ముత్యాలు, ముక్కముల నరసింహ తండ్రి ఆగయ్య అని పోలీసులు తెలిపారు. ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలిపారు.

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్12** మండలంలోని నరసింహుల గూడెం గ్రామ శివారులో నిర్వహిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే క్యాంపు సమీపంలో హైవేకు సంబంధించిన టిప్పర్ డ్రైవర్ అతివేగం వల్ల ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన వనగండ్ల నరేష్(34) ప్లంబర్గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నా క్రమంలో తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పనులు ముగించుకొని మంగళవారం రాత్రి గ్రామానికి వస్తున్న క్రమంలో హైవే రహదారిపై వస్తున్న హైవే కి సంబంధించిన టిప్పర్ డ్రైవర్ అతివేగంతో రివర్స్ తీస్తుండగా అదే దారిలో వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో వ్యక్తి చేతి తలపై నుంచి వాహనం వెళ్లడంతో తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన స్థానికులు సమీప పట్టణమైన మహబూబాబాద్ లోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ఇనుగుర్తి గ్రామానికి చెందిన కొరివి కోటిపై మృతుడి భార్య వనగండ్ల మరియమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు

# సఖి కేంద్రం మహ-బాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**కేసముద్రం,నవంబర్ 12,తొవ్వ:** సఖి కేంద్రం మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ పేనుగొండ లో అవగాహన కార్యక్రమం నర్వహించగా ఈ కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ [illegible] మాట్లాడుతూ...మహిళలు,బాలికలు ఎలాంటి గృహహింసకి వేధింపులకు గురైన సఖి కేంద్రం చేత చేయబడే సహాయం గురించి వివరిస్తూ మహిళలకు వైద్యం వసతి న్యాయపరమైన సహాయం ఉచితంగా అందించబడుతుందని చెప్పారు.మహిళలు బాలికలకు ఎలాంటి సమస్య ఉన్న 181 కి కాల్ చేయాలని చెప్పారు.సఖి న్యాయ సలహాదారు ఉష మాట్లాడుతూ... బాధితులకు ఉచిత న్యాయ సహాయము అందించబడుతుందని వివరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేసముద్రం మండల ఎంఈఓ పెనుగొండ హెచ్ఎం యాదగిరి మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు మీ గ్రామంలో గాని మీ కుటుంబాలలో గాని ఎలాంటి గృహహింస జరిగిన బాల్య వివాహాలు జరిగిన సఖి కేంద్రం వాళ్లకి ఇన్ఫామ్ చేసి తగిన సహాయం పొందవచ్చు అని చెప్పారు.విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కల్పించిన సఖీ కేంద్రం వారికి ఎంఈఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్



కేసముద్రం,నవంబర్12: ,తొవ్వ:ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవ పోస్టర్ ను హైదరాబాదులో బుధవారం ఆవిష్కరించారు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 21 ముదిరాజ్ మహాసభ 11వ, వార్షికోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు ముదిరాజ్ మహా సభ పతాకాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్, ఫిషరీస్ కార్పొరేషన్ చీఫ్ ప్రమోటర్ కొత్త రమేష్ ముదిరాజ్,జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్ ముదిరాజ్, ఎదురబోయిన సూరయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం .



**తొవ్వ ,ఖానాపూర్, నవంబర్ 12**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేదకుటుంబానికి చెందిన జక్కుల సమ్మాలు గారి కుటుంబానికి గ్రామస్తులు ?41,100 నగదు ఆర్థిక సాయంగా మరియు 5 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘ సభ్యులు, బంధువులు పాల్గొని కుటుంబ సభ్యులనుపరామర్శించిఓదార్చారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేసిన ఈ సహాయం జక్కుల సమ్మాలు గారి నిరుపేద కుటుంబానికి గ్రామం మొత్తం అండగా నిలవాలని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బందారపు శ్రీనివాస్ గౌడ్ , పిండి కుమార్ యాదవ్, వేల్పుల రాజాలు, మాచర్ల శ్రీనివాస్ గౌడ్ , భూక్య నరసింహ నాయక్,బొమ్మెర మునేందర్ గౌడ్, గుగులోతు నరేష్, గాడుదుల రమ, చిట్టబోయిన ప్రవీణ్ ముదిరాజ్, రాజారాం వేణు గౌడ్ మాచర్ల నరేష్ గౌడ్ గుగులోతు వెంకన్న , వేల్పుల చిన్న రాజాలు, కడారి ఐలయ్య, జక్కుల ఐలయ్య గార్లు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రామన్నపేట బీఎస్పీ మండల అధ్యక్షుడిగా నకిరేకంటి నరేష్



**యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 12**



బహుజన్ సమాజ్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు నకిరేకంటి నరేష్ నియమితులయ్యారు. రామన్నపేట లో జరిగిన బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సమావేశంలో బి.ఎస్.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కత్తుల కాన్షీరామ్ ఆయనను నియమించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రజా, రైతు మండలంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ తో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి గూని రాజు, ఉపాధ్యక్షుడు పావురాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తొవ్వ ప్రాంతీయం , జాతీయం WWW.THOVVA NEWS.COM

# కేటీఆర్ వ్యాఖ్యలపై ఐపీఎస్ అధికారుల సంఘం ఆగ్రహం

## - బహిరంగ విమర్శలు కాదు , చట్టబద్ధ మార్గం తప్పనిసరి
## - డీజీపీ శివధర్ రెడ్డికి సంఘం పూర్తి మద్దతు
## - అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: హెచ్చరిక



**తొవ్వ ,హైదరాబాద్, నవంబర్ 12:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మరియు మొత్తం పోలీస్ వ్యవస్థపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను సంఘం “అవమానకరమైనవి, బాధ్యతారాహిత్యమైనవి” అని ఖండించింది. డీజీపీపై వ్యక్తిగత దూషణలు చేయడం అసంభవమని, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని స్పష్టం చేసింది. ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఐపీఎస్ అధికారుల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. “డీజీపీ మరియు మొత్తం రాష్ట్ర పోలీస్ వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని చేసిన వ్యాఖ్యలు, ప్రజల్లో తప్పుదారితప్పే అభిప్రాయాలను కలిగిస్తాయి. ఇది పోలీసుల వృత్తి నిష్పాక్షికతకు, గౌరవానికి భంగం కలిగించే చర్య” అని పేర్కొంది. సంఘం తన ప్రకటనలో స్పష్టంచేసింది: “పోలీస్ వ్యవస్థపై నిజమైన అభ్యంతరాలు ఉంటే, వాటిని చట్టబద్ధంగా లేవనెత్తాలి. బహిరంగంగా దూషించడం ప్రజాస్వామ్య పద్ధతికి విరుద్ధం. రాజ్యాంగ సంస్థలపై నిరాధార వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు.” డీజీపీ రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు అధిపతి. అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత లేదా పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు అనుచితం” అని సంఘం పేర్కొంది. తెలంగాణ పోలీసులు ఎల్లప్పుడూ చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా పనిచేస్తున్నారని, సీనియర్ ప్రభుత్వ అధికారుల గౌరవాన్ని రాజకీయ వేదికల్లో దెబ్బతీయకూడదని హెచ్చరించింది.

# కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్కూల్ లో జిల్లా స్థాయి ఆర్చరీ టోర్నమెంట్ ఎంపిక

## ఖమ్మం జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్టా శంకరయ్య

**తొవ్వ ,ప్రతినిధి ,భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 12**
ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఆర్చరీ జూనియర్ బాల బాలికల మరియు ఆర్చరీ సీనియర్ స్త్రీ పురుషుల టోర్నమెంటు-కం-సెలక్షన్ తేదిలను ఈ నెల 14 తేదీ ఉదయం 7.00 గం.లకు కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ నందు జరుపబడుతాయని ఖమ్మం జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుట్టా శంకరయ్య సూచించారు. ఎంపికైన ఆర్చర్లు తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ పోటీలలో ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు , .జూనియర్ బాల బాలికలు పోటీ వివరాలు 40 మీటరు మరియు 30 మీటర్లు డబుల్/70 మీటర్ల ఇండియన్ రౌండ్ రికర్వు రౌండ్ ,కాంపౌండ్ రౌండ్ డబుల్/50 మీటర్లు రికర్వు రౌండ్ 50 మీటరు మరియు 30 మీటర్లు డబుల్/70 మీటర్లు సీనియర్ స్త్రీ పురుషులుఇండియన్ రౌండ్ కాంపౌండ్ రౌండ్ అర్హత: 2005 జనవరి 1 లేదా ఆ తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులు అని వయసు జనన ధృవీకరణ పత్రము సమర్పించాలన్నారు పోటీలో పాల్గొనెవారు తేది: 13-11-2025 లోపు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ 11 అసోసియేషన్ వాట్సప్ గ్రూప్ ఎంట్రీలు నమోదు చేసుకోవాలని, ప్రత్యక్షంగా పంపిన ఎంట్రీలు పరిగణలోకి తీసుకోబడవన్నారు ఈ కార్యక్రానికి కన్వీనర్స్ :1) బి. చందు, హెడ్ మాస్టర్, కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్, పాల్వంచ మండలం. 2) యస్. బాలసుబ్రహ్మణ్యం, ఫిజికల్ డైరెక్టర్, సెల్ నెం. 9705977898. టోర్నమెంటు ఆర్గనైజేషన్ మెంబర్స్: 1. జి. మారప్ప, కోచ్, సెల్ నెం. 9398284976 2. కె. కళ్యాణ్, కోచ్, సెల్ నెం. 95157237803. పి. నగేష్, కోచ్, సెల్ నెం. 9573016729 సంప్రదించాలన్నారు





# పేదల సంక్షేమం కోసం రేవంత్ ప్రభుత్వం పెద్దపీట

## పాలకుర్తి లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో22 మంది నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణి

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 12:**
పేదల సంక్షేమం కోసం రేవంత్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు 22 మంది నిరుపేద ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు . అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహరహితులకు ఇళ్లు నిర్మించే అవకాశం కల్పించబడుతోందని వివరించారు..ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, మరిన్ని అర్హులైన పేద కుటుంబాలను కూడా త్వరలోనే ఈ పథకంలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఎమ్మెల్యే గారు తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు



# మానవతకు మారుపేరుగా

# హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్



## అంధత్వాన్ని నిర్మూలించడమే ధ్యేయంగా మేఘ ఉచిత కంటి వైద్య శిబిరం





తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 12:
మానవతకు మారుపేరుగా హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తుందని ప్రజా సంక్షేమంకోసం3 దశాబ్దాలుగా ప్రజలకు అంకొత్తభావంతో సేవ కార్యక్రమాలు ప్రారంభించిదని టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు బుధవారం పాలకుర్తి నియోజకవర్గాల్లో అంధత్వాన్ని నిర్మూలించడమే ధ్యేయంగా మేఘ ఉచిత కంటి వైద్య శిబిరన్నీ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి తో కలిసి ప్రారంభించారు అనంతరంమాట్లాడుతూ పాలకుర్తి మండలంలోని %ఎ=జీ=% ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంద్వారా %-% వేలాదిమందికి ఉచిత కంటి సేవలు.అందుతున్నాయని ప్రజా సేవలో నిరంతరం ముందుండే హనుమండ్ల రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ (%ఎ=జీ=%) మరోసారి మానవతా ధర్మానికి నిదర్శనంగా నిలిచిందన్నారు . ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతిపెద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమం శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిసిన్హారు .మండల పరిధిలోని పలు గ్రామాల నుండి వృద్ధులు, మహిళలు, యువకులు సహా వేలాది మంది ప్ర జ లం త ర లి వ చ్చి తమ కంటి ప రీ క్ష లం చేయించుకున్నారు..ఈ వైద్య శిబిరం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి పరీక్ష, అవసరమైన మందులు, కంటి అద్దాలు చికిత్స అవసరమున్న వారికి ఉచిత శస్త్రచికిత్సకు రిఫరల్ అవకాశాలు కల్పించడం జరిగింది.తామట్రస్ట్ ఆధ్వరంలో ప్రతీ సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు..టీపీసీసీ వైస్ ప్రసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు (ట్రస్ట్ చైర్మన్) మాట్లాడుతూ.. మా హనుమండ్ల కుటుంబం గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తోంది. మేము రాజకీయంగా ఉన్నా, మా సేవా మనసు మాత్రం ప్రజలతో ముడిపడి ఉంటుంది.. కంటి వెలుగు అంటే జీవన వెలుగు, అది అందరికీ అందాలని మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోంది, అని అన్నారు.ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు నిర్వహించిన రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, అనాధాశ్రమాలకు సహాయాలు, వైద్య సహాయాలు మొదలైన సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు.పాలకుర్తి ప్రజల ప్రేమ, విశ్వాసమే తమకు శక్తి అని అన్నారు..“సేవే మతం %-% సేవే సంతోషం” అనే నినాదంతో ఈ ట్రస్ట్ భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టనుంది.